DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 10-04-2026

## ముస్తాబైన అంకంపెల్లి..!!

- పైలట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం...
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆదివాసి గిరిజనులు...
- ఎన్నో ఏండ్లకళ నెరవేరిన వేళ
- అంకంపెల్లి, కౌశెట్టివాయిల్లో పేదింటి కళ నెరవేరబోతుంది...




10



# నల్లమాస్ లీడర్



- వివాదాలకు దూరంగా సమస్యలకు దగ్గరగా ఉండడమే తన నైజం
- అన్న అని పిలిస్తే కిలోమీటర్ల మేర దూరంలో ఉన్న కూతవేటు లో ఉన్నట్టు స్పందిస్తాడు
- అంత తానే అన్నట్లుగా కవితక్క పార్టీలో తమ్ముడు శ్రీకాంత్ స్వరం
- పార్టీ ప్రకటన పిమ్మట ప్రజల్లో ప్రజానేతగా
- రాబోయే రోజుల్లో పార్టీలో కీలక బాధ్యతలు
- జాగృతి రూపాంతరమే లక్ష్యంగా సమీక్షలు,పర్యటనలు
- కొత్త పార్టీలో నూతన శకానికి నాందిగా
- జాగృతి పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేదిశగా నలమాస శ్రీకాంత్ గౌడ్ అడుగులు
- జాగృతి పార్టీలో తానే స్పెషల్ అట్రాక్షన్

2

## నిత్యం ప్రజల్లో ఉంటాడు

### జనంలో చొచ్చుకుపోయే గుణమే తన బలం

తెలంగాణ లో కల్వకుంట్ల కవిత నూతనంగా ఏర్పాటు చేయబోయే జాగృతి రాజకీయ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది.పార్టీలో కవిత సమక్షంలో చేరేందుకు నాయకులు కార్యకర్తలు చీమలదండులాగా పార్టీ కార్యాలయానికి చేరుకుని బారులు తీరుతున్నారు ఈ క్రమంలో జాగృతి నూతనంగా నిర్మించబోయే పార్టీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టే దిశగా శ్రీకాంత్ గౌడ్ అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజల మధ్యే జీవిస్తూ, ప్రజల సమస్యలను తనవిగా భావించే నాయకుడిగా నలమాస శ్రీకాంత్ గౌడ్ జాగృతి పార్టీలో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. “నలమాస్ లీడర్” అనే పేరే ఆయనకు ప్రజల్లో చొచ్చుకు పోయే తత్వంలో నుండే పుట్టుకొచ్చింది జనం లో ఉన్న ఆదరణకు నిదర్శనంగా నిలిచింది అందరికీ అందుబాటులో ఉండి సమస్య ఏదైనా వచ్చి వాలతాడు,తాను ఉన్నాడు,అనే బరోస కలిపించే స్వభావం ఆయనకు బలంగా మారాయి.

హైదరాబాద్,ఏప్రిల్9,(డిడి9 వార్త)

ఉపాధి హామీ కూలీల పట్ల శాపంగా మారిన

## ఆన్లైన్ హాజరు

- భగ్గు మంటున్న ఎండలు ... హాజరు కోసం అల్లాడుతున్న కూలీలు
- మాస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలంటున్న ఉపాధి హామీ కూలీలు

10



## ఆర్జీఐఏలో భారీగా డ్రగ్స్ పట్టివేత




9

- రూ.4.6 కోట్ల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం
- బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ భారతీయ ప్రయాణికుడి వద్ద 13.2 కిలోలు లభ్యం



# నల్లమాస్ లీడర్

## నిత్యం ప్రజల్లో ఉంటాడు

### జనంలో చొచ్చుకుపోయే గుణమే తన బలం



- వివాదాలకు దూరంగా సమస్యలకు దగ్గరగా ఉండడమే తన నైజం
- అన్న అని పిలిస్తే కిలోమీటర్ల మేర దూరంలో ఉన్న కూతవేటు లో ఉన్నట్టు స్పందిస్తాడు
- అంత తానే అన్నట్లుగా కవితక్క పార్టీలో తమ్ముడు శ్రీకాంత్ స్వరం
- పార్టీ ప్రకటన పిమ్మట ప్రజల్లో ప్రజానేతగా
- రాబోయే రోజుల్లో పార్టీలో కీలక బాధ్యతలు
- జాగృతి రూపాంతరమే లక్ష్యంగా సమీక్షలు, పర్యటనలు
- కొత్త పార్టీలో నూతన శకానికి నాందిగా
- జాగృతి పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేదిశగా నలమాస శ్రీకాంత్ గౌడ్ అడుగులు
- జాగృతి పార్టీలో తానే స్పెషల్ అట్రాక్షన్

**హైదరాబాద్,ఏప్రిల్9,(డిడి9 వార్త):**

నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడిగా శ్రీకాంత్ గౌడ్ పేరు తెచ్చుకున్నారు. ఎక్కడ సమస్య ఉన్నా, ఎవరైనా "అన్న" అని పిలిస్తే, ఎంత దూరంలో ఉన్నా వెంటనే స్పందించే గుణం ఆయనకు బలంగా మంచి గుర్తింపు లభిం చింది.కిలో మీటర్ల దూరంలో ఉన్నా, కూతవేటు దూరంలో ఉన్నట్టు స్పందించే నాయకత్వం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.వివాదాలకు దూరంగా, సమస్యలకు దగ్గరగా ఉండే విధానం ఆయనను ప్రజలకు మరింత చేరువ చేసింది. మాటల్లో కాదు, పనుల్లోనే తన నాయకత్వాన్ని చూపిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారు.

సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్రీకాంత్ గౌడ్ చిన్ననాటి నుంచే సమాజంపై అవగాహన, పేదల పట్ల మమకారం కలిగి పెరిగారు. మానుకోట జిల్లా ఇనుగుర్తి మం డలం చిన్న నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను ప్రారంభించి, అదే మండలంలో జడ్ పి హైస్కూల్ లో చదు వును కొనసా గించారు. ఆర్థిక ఇబ్బం దులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా మానుకోట పట్టణంలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి, తర్వాత కాకతీయ విశ్వవి ద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఎంఎ , ఎంటిఎం పూర్తి చేసి టూరిజం మేనేజ్మెం ట్ లో పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు ఎంతోమందికి ఆలోచనగా మారారు తెలంగాణ ఉద్యమం నుంచి ప్రారంభమైన శ్రీకాంత్ ప్రయాణం, జాగృతి సంస్థ ద్వారా మరింత బలపడింది. కవితక్కకు అత్యంత విశ్వసనీ యుడిగా ఎదిగిన శ్రీకాంత్ గౌడ్, జాగృతి సంస్థలో కీలక పాత్ర పోషించారు. "పార్టీలో తమ్ముడు" అనే స్థాయిలో ఆయనకు ఉన్న ప్రాధాన్యం, ఆయన కృషికి నిదర్శనం. జాగృతి పార్టీ ప్రకటన తర్వాత, ప్రజల్లో ప్రజానేతగా ఎదిగే దిశగా శ్రీకాంత్ గౌడ్ అడుగులు వేస్తున్నారు. ఉద్యమంలో సంపాదిం చిన అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం, ఆయనను రాజకీయా ల్లో మరింత బలంగా నిలబెడుతున్నా యి. జాగృతి రూపాంతర నూతన పార్టీ లక్ష్యంగా సమీక్షలు, పర్యట నలు చేపడుతూ పార్టీని గ్రామ స్థాయిలో బలపరచడానికి కృషి చేస్తున్నారు. యువతను, మహిళ లను, అణగారిన వర్గాలను రాజకీ యాల్లోకి తీసుకురావడమే ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది. కొత్తగా ఆవి ర్భవించబోయే రాజకీయ పార్టీ జాగృతి నిర్మిస్తున్న పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టే దిశగా శ్రీకాంత్ గౌడ్ ముందుకు సాగుతు న్నారు. ప్రజలతో నేరుగా మమేక మవుతూ, వారి సమస్యలను నేరుగా పరిష్కరించే బాధ్యత స్థాయి నాయ కుడిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. రాబోయే రోజుల్లో కీలక బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నా యని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చదువుకున్న వ్యక్తి కావడం సుదీర్ఘ రాజకీయ అనుభ వం కలిగిన వ్యక్తి గా పార్టీ నిర్మా ణంలో, ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర మరింత పెరగనుంది. శ్రీకాంత్ గౌడ్ ఆడంబరాలకు అర్భా టలకు ప్రాధాన్యతను ఇచ్చే నేత కాక పోవడమే ప్రజల్లో ప్రత్యేకత సంతరిం చుకుంది ఫ్లెక్సీ లు కాటౌట్ లకు దూ రంగా ఉంటూ ప్రజలకు చేరువగా ఉండే స్వభావమే అటు పార్టీలో ఇటు ప్రజల్లో "మన వాడు"గా ముద్ర పడింది అంచలంచలుగా ఎదిగి పార్టీలో క్రియాశీల పాత్ర పోషించే స్థాయికి తీసుకువచ్చింది జాగృతి పార్టీలో "శ్రీకాంత్ స్పెషల్ అట్రాక్షన్"గా మారిన ఆయన, తన నాయకత్వంతో కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తున్నారు. పోరాటాల నుంచి వచ్చిన నాయకుడు, ప్రజల మధ్యే పెరిగిన వ్యక్తి, నమ్మకంతో ముందుకు సాగుతున్న నాయకత్వం – ఇవన్నీ కలిసి శ్రీకాంత్ గౌడ్ ను భవిష్యత్ రాజకీయాల్లో కీలక వ్యక్తిగా నిలబెడుతున్నాయి. ప్రజలతో ఉన్న అనుబంధం, ఉద్యమాల ద్వారా సంపాదించిన అనుభవం, నిబద్ధత తో కూడిన నాయకత్వం... ఇవన్నీ కలిసి నలమాస శ్రీకాంత్ గౌడ్ ను ఒక ప్రత్యేకమైన ప్రజానాయకుడిగా నిలబెడుతున్నాయి.











# మార్కెట్లో రైతుల సరుకులన్నింటికీ జండా పాటను అమలు చేయాలి

- **మిర్చి క్వింటాకు 25వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలి**
- **ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్**
- **ఎనుమాముల మార్కెట్ ను సందర్శించిన ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం**

**డీ డీ 9 వార్త, ములుగు :**

మార్కెట్లో రైతులు సరుకులను అమ్మే సందర్భంలో నిర్ణయించే జెండా పాటను సరుకులన్నింటికీ అమలు చేసి దోపిడిని నివారించాలని, మిర్చికి క్వింటాకు 25వేల రూపాయల కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.

ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను సందర్శించి పంటల క్రయవిక్రయాలను, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ శ్రీలక్ష్మణుడు, డి ఎం ఓ సురేఖ, మార్కెట్ కార్యదర్శి మల్లేశంలకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే మార్కెట్లో సరైన ధర రాక తీవ్రంగా నష్టపోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులు తీసుకువచ్చిన మిర్చి పంటకు జెండా పాట పేరుతో కేవలం కొద్ది మంది రైతుల సరుకులకే అమలు చేసి మెజారిటీ రైతాంగానికి జెండా పాట కంటే అధిక వ్యత్యాసంతో కొనుగోలు చేస్తూ రైతులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి కొనుగోళ్లకు ఎలాంటి ప్రమాణాలు లేకపోవడంతో వ్యాపారులు ఖరీదుదారులు తమ ఇష్టానుసారంగా ధరలను నిర్ణయిస్తున్నారని అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి మంచి డిమాండ్ ఉన్నదని అదే సందర్భంలో గతంతో పోల్చితే పంట విస్తరణ దిగుబడి తగ్గిందని ఇలాంటి పరిస్థితుల్లో కుంటి సాకులతో రైతులు పండించిన మిర్చికి ధరను తగిన స్థాయిలో నిర్ణయించకపోవడం అన్యాయం అన్నారు. అందుకని కనీసం జెండా పాటనైనా కొద్దిపాటి వ్యత్యాసంతో రైతులందరికీ సరుకులకు అమలు చేసి న్యాయం చేయాలని, అలాగే మిర్చికి కనీస మద్దతు ధర కింటాకు 25 వేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతుల పంటలను తక్కువ ధరకు కొనుగోలు చేసి నష్టపరిచి మోసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఏఐసిటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ రైతు సంఘం నాయకులు మంద రవి కర్ర రాజిరెడ్డి ఐతం నాగేష్ మొగిలి శ్రీనివాస రావు పరిమళ గోవర్ధన్ రాజు సోమిడి రవి పేర బోయిన ఐలోని నరసయ్య ప్రభాకర్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ములుగు కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఐఏఎస్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో తేదీ 09.04.2026న కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. యూనియన్ సభ్యులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కలెక్టర్ గారికి శాలువా పుష్పగుచ్ఛం మరియు బహుమతి అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఉద్యోగులకు మరియు ములుగు జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ జిల్లాను ముందంజలో నడిపించుటకు తనవంతుగా అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కలెక్టర్ గారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను స్వీకరించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, వి ఉదయ్ కుమార్ రెడ్డి అసోసియేషన్ అధ్యక్షులు, అంబి కుమారస్వామి కోశాధికారి, టి ప్రదీప్ వైస్ ప్రెసిడెంట్, పిట్టల రవి పంచాయతి సెక్రటరీల ఫోరం అధ్యక్షులు, రాంగోపాల్ మహేందర్ శ్రీవాణి, తేజస్విని, పరం సింగ్ రమాదేవి, సుప్రియ, స్నేహ, ప్రనూష అనుష, స్రవంతి, రవీందర్, వీరస్వామి, యశ్వంత్, నాగార్జున, రఘు ప్రసాద్, ఆశ్రిత్, రాజేష్, నరేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆదివాసీల అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా
# నాంచారమ్మ జాతర నిర్వహించాలి

- **-తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు**
- **-జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా పల్లకొండ భాస్కర్ ఎంపిక**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ఆదివాసీల అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా నాంచారమ్మ జాతరను వైభవంగా నిర్వహించాలని తెలంగాణ ఆదివాసి ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు. గురువారం రామానుజాపురం గ్రామంలో శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి సమక్షంలో జాతర ఉత్సవ కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఉత్సవ కమిటీ చైర్మన్గా నాంచారమ్మ జాతరను నిర్వహించామని ఈసారి యువ నాయకత్వానికి ఉత్సవ కమిటీ బాధ్యతలను అప్పగించడం జరుగుతుందన్నారు. మే 1 నుంచి జరిగే జాతరకు రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి ఎరుకల కులస్తులు, భక్తులు హాజరవుతారని వారికి అన్ని రకాల వసతులు కల్పించేలా ఉత్సవ కమిటీ పని చేయాలని కోరారు. అందరినీ కలుపుకొని ముందుకు పోవాలని అప్పుడే జాతర విజయవంతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురికి సన్మానం చేశారు.

**మంత్రి సీతక్క సహకారంతో జాతరకు ఏర్పాట్లు**

మంత్రి సీతక్క సహకారంతో జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు కల్పించేలా పనిచేస్తామని శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. రామానుజాపూర్ గ్రామ పరిధిలో కాకతీయుల కాలంలో నిర్మించిన ఐదు శివలింగాలతో కూడిన పంచకూటాలయంగా పిలవబడే నాంచారమ్మ ఆలయం ఎంతో విశిష్టమైనదన్నారు. అభివృద్ధి పేరుతో విప్పి కుప్పపెట్టిన ఆలయాన్ని పునర్నిర్మించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు కల్పించేలా అధికారులు పనిచేయాలని కోరారు. మే ఒకటి న జరిగే నాంచారమ్మ జాతరలో ప్రతి ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతోందని, నాంచారమ్మ జాతర నిర్వహణలో ముందుండి నడిపించిన రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు కృషి అభినందనీయమన్నారు.



**నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా పల్లకొండ భాస్కర్**

నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్గా పల్లకొండ భాస్కర్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడారు. ఆదివాసుల సంప్రదాయాలకు అనుగుణంగా జాతరను నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించేలా ఉత్సవ కమిటీ పని చేస్తుందని అన్నారు. తనకు మొదటిసారి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజుకు ఇతర ఎరుకల కులస్తులు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామానుజపురం గ్రామ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ బుర్ర సమ్మయ్య ఉప సర్పంచ్ రావుల రవీందర్ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు, జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్, భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు సుభాష్, తెలంగాణ ఆదివాసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అంగడి ప్రశాంత్ , మహిళా నాయకురాలు దేవరాయ రజిత తదితరులు ఉన్నారు.





# రామగుండం లో బి.ఎల్.ఓ లు గా రాజీనామా చేసిన 114 మంది ఆర్పీ లు

- **బి.ఎల్.ఓ లుగా దూర ప్రాంతాలకు పంపడం ద్వారా ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది.**

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 10:**

రామగుండం నియోజకవర్గంలో బూతు లెవెల్ అధికారులుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్పీలు 2016 నుంచి వారికి అనుకూలమైన ప్రాంతంలో పని చేస్తున్న వారిని రెవెన్యూ అధికారులు కొంతమంది ఆర్పీలను దగ్గరి ప్రాంతం నుండి దూర ప్రాంతాలకు పంపడం వల్ల ఆర్పీలపై ఆర్థిక భారం పడుతుంది. ఆర్పీ లు ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు చెందిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇప్పించేందుకు తమ విధులను నిర్వర్తించడం జరుగుతుంది. ఇది కాకుండా అదనంగా ఆర్పీ లు బి.ఎల్.ఓ విధులు కూడా ఎలాంటి బెనిఫిట్ లేకుండా అదనంగా చేయడం జరుగుతుంది. ఆర్పీ లు స్వంతం గా డబ్బులు పెట్టుకుని రవాణా భారాన్ని మోయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారు, ఎందుకంటే ఆర్పీలకు గౌరవ వేతనం కూడా 6 వేలు మాత్రమే ఇస్తారు, అదనంగా బి.ఎల్.ఓ లు గా పని చేస్తున్న ఆర్పీ లకు ప్రభుత్వం ఎలాంటి రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. కనుక దూర ప్రాంతాల కు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలు వెళ్ళేందుకు సుముఖంగా లేరు, కొంత మంది అధికారులు ఆర్పీ లను దూర ప్రాంతాలకు వెళ్ళాలని ఒత్తిడి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నందున 114 మంది ఆర్పీ లు బి.ఎల్.ఓ లు గా విధులు నిర్వహించలేమని పేర్కొంటూ రాజీనామా చేయడం జరిగిందని, కనుక జిల్లా కలెక్టర్ స్పందించి దూర ప్రాంతాలకు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలను పంపకుండా దగ్గర ఉన్న ప్రాంతాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్పీ లు కోరుతున్నారు.



## తోటమాలి,జిఎం ఆఫీస్ హౌస్ కీపింగ్ కార్మికులకు పని వేళలు మార్చాలి

- ఏ వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్.(ఐ ఎఫ్ టీ యు).

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 10:**

వేసవికాలం ఎండలు తీవ్రంగా ఉన్న సందర్భంలో కాంట్రాక్టు కార్మికులు పనులు సరిగ్గా నిర్వహించలేక పోతున్నారు కాబట్టి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల ఇబ్బందులను అర్థం చేసుకొని పని వేళలు మార్చాలని కోరుతూ పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఫారెస్ట్ డీజీఎం కర్ణ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా మండిపోతున్న తరుణంలో సింగరేణి సంస్థలో తోటమాలి, జిఎం ఆఫీస్ హౌస్ కీపింగ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఎండ ల తీవ్రత వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఉదయం 6. గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పని వేళలు మార్చాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు ఈ నరేష్, బి అశోక్, ఐ రాజేశం, నాగమ్మ , విజయ లక్ష్మి, కృష్ణవేణి, దిలీప్, డి లక్ష్మి, దుర్గమ్మ ,భాగ్యలక్ష్మి, దేవుని లక్ష్మి పెండ్యాల లక్ష్మి మధుర పద్మ, రోషిని తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే పల్లా

**జనగామ, ఏప్రిల్ 9(డిడి 9వార్త ) బ్యూరో**

రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జనగామ మండలం పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్లపహాడ్, అడవి కేశవపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం సేకరణ కేంద్రాలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్మకాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ తప్పకుండా అందుతుందని, చెల్లింపులు ఆలస్యమైతే రైతుల ఖాతాల్లో త్వరగా జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మిల్లర్లు ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయన, ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని సూచించారు.



## సమిష్టి గా ఉండి... సమస్యలపై పోరాడాలి

- జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి
- అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు, ఇండ్లు హెల్త్ కార్డులు, అర్హులకు అందేలా చూడాలి
- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దయాసాగర్




**భూపాలపల్లి ఏప్రిల్ 9 ( డిడి 9 వార్త )**

సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు, ఇండ్లు, అక్రిడిటేషన్ కార్డులు సాధించుకోవాలనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి దయా సాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం నాడు జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు జీత భత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని, జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు భార్యకు కేవలం మూడు వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి అయిదు వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలికంగా పని చేస్తుందని అన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తుందన్నారు. సుదీర్ఘంగా పెండింగ్ లో ఉన్న ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పించన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం తదితర సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తూ వినతిపత్రాలు, దరఖాస్తులు ఇస్తూ ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ల దృష్టికి తెస్తుందన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల పిల్లలకు కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఫీజు రాయితీ కల్పించడం లేదనీ, కావున అట్టి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ 2026 నూతన డైరీ నీ ఆవిష్కరించారు.ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, రోంటా ల శంకర్,జిల్లా ఉపాధ్యక్షుడు ములకల లక్ష్మారెడ్డి,కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ టి. దుర్గయ్య, సలహాదారు రమేష్, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి కమలాకర్, కోశాధికారి భాస్కర్, మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రహీం పాషా, జోవర్ధన్,తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

- పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి ఏప్రిల్ 9 ( డిడి 9 వార్త )**

ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు నాల్గవ స్థంభంగా కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఐక్యతే వారి శక్తి అని హక్కుల సాధనకు అందరూ ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉంది అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆయన గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఏప్రిల్ 23, 24 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి మహాసభలు జర్నలిస్టుల సమస్యలు, సవాళ్లు, భవిష్యత్ దిశపై చర్చించే కీలక వేదికగా నిలుస్తాయని అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఒకేచోట చేరి తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా వృత్తి అభివృద్ధికి దోహదం కలుగుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణకు ఇలాంటి సమావేశాలు మార్గదర్శకంగా నిలుస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య తో పాటు యూనియన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మటి రవీందర్ . గట్టు రవీందర్,కడపక రవి, కారుకూరి కేతం వెంకటేశ్వర్లు, మారుపెల్లి చంద్రమౌళి, రాచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ ఏప్రిల్ 9 (డిడి 9వార్త ) బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపికి కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు క్రమశిక్షణతో పనిచేస్తాయని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, టార్పాలిన్లు, టెంట్లు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అమ్మిన 3-4 రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.

ప్రభుత్వానికి ఆర్థిక భారం వచ్చినా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే నెల్లుట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

గ్రామంలో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాకుండా చెరువులోకి డ్రైనేజీ నీరు రాకుండా సీవరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతీయ రహదారిపై యూటర్న్, వాగుపై చెక్‌డ్యామ్ కమ్ రోడ్డు నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామకృష్ణ, మాజీ జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, తహసీల్దార్, ఎంపిడివో, వ్యవసాయ శాఖ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా...

- **విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు.ఏప్రిల్ 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరులోని గవర్నమెంట్ ఐటీఐ, ఏటీసీ (Govt. ITI, ATC)లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇన్స్టిట్యూట్‌లోని పరికరాలు, శిక్షణ సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులు పొందుతున్న సాంకేతిక విద్యపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ అందించడం ద్వారా విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో MPO వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ జి. రవి, సూపరింటెండెంట్ జ్యోతి రాణి, సీనియర్ అసిస్టెంట్ సాధన, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, CI నాగబాబు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి,గణేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వేసవి దృష్ట్యా ముందస్తుగా చేతి పంపుల మరమ్మత్తులు..

- **ఎమ్మెల్యే పాయం ఆదేశాల మేరకు మరమ్మత్తులు చేయిస్తున్న సర్పంచ్ & ఉప సర్పంచ్ లు.**

**మణుగూరు.ఏప్రిల్ 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం,సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలోని రిపేర్ లో ఉన్నటువంటి హ్యాండ్ బోర్ (చేతి పంపులు) లను రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా మరమ్మత్తులను చేపట్టారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ లు పనులను పర్యవేక్షించారు. ఎండలు తీవ్రంగా ముదరక ముందే పాడైన బోర్లను బాగుచేస్తున్నామని,పంచాయతీ లోని ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మాదాడి రాజేష్, కోలపిన్ని మానస, ఊకె కృష్ణవేణి, మాజీ వార్డు సభ్యురాలు గద్దల ఆదిలక్ష్మి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ అరుంధతి,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రూల్స్ వెంటనే అమలు చేయాలి

- **తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

**భూపాలపల్లి ఏప్రిల్ 9 ( డిడి 9 వార్త )**



ఆర్టిజన్ కార్మికులకు ఎలక్ట్రికల్ బోర్డు సర్వీస్ రూల్స్ వెంటనే అమలు చేయాలని టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి కేటీపిపి ప్రధాన ద్వారం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని ఆర్టిజన్ కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గత రెండు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆర్టిజన్ కార్మికులు సమ్మె చేపడుతున్న నేపథ్యంలో, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న రవి పటేల్ అనంతరం మాట్లాడుతూ,

ఆర్టిజన్ కార్మికులకు వెంటనే ఏపీఎస్ఇబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టిజన్లుగా విలీనం కాని కార్మికులను తక్షణమే ఆర్టిజన్లుగా విలీనం చేయాలని,వారి విద్యార్హతలకు అనుగుణంగా కన్వర్షన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. భూపాలపల్లి డివిజన్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కూడా రవి పటేల్ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పనిచేస్తున్న అన్మాండ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి, వారికి భద్రతా చర్యలు కల్పించాలని, విద్యార్హతల ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 23,000 మంది విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను విద్యుత్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. ఆర్టిజన్ కార్మికులు లేకుండా విద్యుత్ శాఖ ఒక్కరోజు కూడా ముందుకు సాగలేదని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించకపోతే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందని రవి పటేల్ హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో ఆర్టిజన్ కార్మికులు ఎప్పుడైనా పిలుపునిచ్చినా, టిఆర్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండి పోరాడతారని హామీ ఇచ్చారు.కార్మికులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తే పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సింగరేణి కార్మిక విభాగం అధ్యక్షుడు అనంతల సంపత్ (బొట్టు),భూపాలపల్లి ఎలక్ట్రిషియన్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా నాయకులు ప్రణయ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపూర్ అంగన్వాడి (1) సెంటర్లో ఏ ఎల్ ఎం సి కమిటీ సమావేశం

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ అంగన్వాడి ఫస్ట్ సెంటర్ ఏ ఎల్ ఎం సి కమిటీ మీటింగ్ పెట్టడం జరిగింది. అందులో సర్పంచి సుగుణ వార్డు సభ్యులు వివోఏలు వివో అధ్యక్షురాలు ఏఎన్ఎం ఆశ వర్కర్లు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు ఆరు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు టి హెచ్ ఆర్ పిల్లల తల్లులు అందులో భాగంగా ఒక బాబుకి ఒక పాపకి అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అంగన్వాడీ టీచర్ చంటి రజిత ఆధ్వర్యంలో జరిగింది.

# అదుపుతప్పి పల్టీ కొట్టిన లారీ ట్యాంకర్

**బోనకల్,ఏప్రిల్ 09,(డీడీ9 వార్త):**



మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది, ఎస్సై పొదిలి వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గురువారం సుమారు 1:30 గంటల సమయంలో జగ్గయ్యపేటకు చెందిన రామంజనేయ ట్రాన్స్‌పోర్ట్ AP39 T6979 నంబరు గల ఫ్లై యాష్ ట్యాంకర్ కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట వైపు వెళుతున్న క్రమంలో అతివేగం కారణంగా డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో ట్యాంకర్ బోల్తా పడిందన్నారు,ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ చక్రపాణి పై పడటంతో అతను అక్కడికక్కడే మరణించాడని అన్నారు,మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి,కేసు నమోదు చెసి తదుపరి విచారణ చేపట్టనున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.

# డీసీపీ, మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా చలివేద్రం ప్రారంభం

**జనగామ ఏప్రిల్ 9(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా కేంద్రంలో NSUI 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. జనగామ జిల్లా తొలి NSUI అధ్యక్షుడు, ప్రస్తుత ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యుడు చిలువేరు అభి గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ చలివేంద్రాన్ని జనగామ డీసీపీ రామచంద్ర నాయక్, మున్సిపల్ కమిషనర్ డి. మహేశ్వర్ రెడ్డి, సీఐ పి. సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విద్యార్థులు, యువత, ప్రజల కోసం సేవా కార్యక్రమాల్లో అభి గౌడ్ ఎల్లప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. యువత సామాజిక బాధ్యతతో ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజలు, ట్రాఫిక్ సిబ్బంది, యువకులు, కాంగ్రెస్ పార్టీ మరియు NSUI నాయకులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శిగా సార్ల తిరుపతి



**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 10:**

ఈరోజు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సార్ల తిరుపతి, తండ్రి. పోశం, నివాసం గోదావరిఖని విట్టల్ నగర్ కు చెందిన వారిని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమించినట్లు నియామక పత్రాన్ని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి వారి చేతుల మీదుగా సార్ల తిరుపతి అందజేసారు. ఎన్నికైన మాట్లాడుతూ తెలంగాణ.ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లాలో జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసి ఎరుకల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని ఎప్పటికిప్పుడు ఎరుకల సమస్యలను ప్రభుత్వం దృష్టికి

తీసుకవెళ్తానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్ , రేవెల్లి తిరుపతి, సంపత్, ఎల్లయ్య, శారద, రాయమల్లమ్మ , కనకమ్మ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# మహాత్మా జ్యోతిబా పులే జయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు

- **ఆర్జీ-1 జిఎం కార్యాలయం లో సమీక్ష సమావేశం**
- **అన్ని గనులు, విభాగాల్లో ఘనంగా వేడుకల నిర్వహణకు సన్నాహాలు**
- **ప్రత్యేక బడ్జెట్‌తో సమగ్ర ఏర్పాట్లు**
- **కార్యక్రమ నిర్వహణపై అధికారులతో విస్తృత చర్చ**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 09 (డిడి9 వార్త):**

సింగరేణి ఆర్జీ1 ఏరియాలో ఈ నెల 11న జరగనున్న మహాత్మా జ్యోతిబా పులే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యాజమాన్యం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆర్జీ1 జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో యస్.ఓ టు జీఎం కే. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో బీసీ లైజన్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, బీసీ-ఓబీసీ సభ్యులతో కలిసి వేడుకల నిర్వహణపై వివిధ అంశాలపై సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణ విధానం, వేదిక ఏర్పాటు, అతిథుల ఆహ్వానం, పుష్పాంజలి కార్యక్రమం, సభ నిర్వహణ, అధికారుల బాధ్యతల కేటాయింపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

యస్.ఓ టు జీఎం కే. చంద్రశేఖర్ మాట్లాడుతూ..., రామగుండం ఏరియాలోని అన్ని గనులు మరియు విభాగాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి విభాగం సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేయాలని సూచించారు.

మహాత్మా జ్యోతిబా పులే జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, సమగ్రంగా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు.

ఈ సమావేశంలో యస్.ఓ టు జీఎం కే. చంద్రశేఖర్, బీసీ లైజన్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, బీసీ-ఓబీసీ సెక్రటరీ బత్తుల పోషం, రాజేందర్, కె. మల్లేశం, సీనియర్ పి.ఓలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, ఏరియా వర్క్‌షాప్, సివిల్ విభాగ అధికారులు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# మణుగూరులో ఘనంగా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలు..

- **పార్టీ నేతలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు..**

**మణుగూరు.ఏప్రిల్ 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలను గురువారం నాడు మణుగూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని గుట్ట మల్లారం నందు గల బిఆర్ఎస్ పార్టీ మణుగూరు కార్యాలయం నందు పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్

చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా.. బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రియతమ నేత, పేదప్రజల ఆశాజ్యోతి అయిన రేగా కాంతారావు గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాక్షేత్రంలో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మణుగూరు యువజన నాయకుల ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి బ్రెడ్డు,పళ్ళు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం బాలవెలుగు అనాథ పిల్లల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

మరో కార్యక్రమంలో రేగా కాంతారావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీమతి మునుగోటి ప్రమీల ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు . అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, అడపా అప్పారావు, తాళ్ళపల్లి యాదగిరి గౌడ్,ముత్యంబాబు, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మునుగోటి ప్రమీల, మరియు యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో స్వచ్ఛత అభియాన్–యోగాభ్యాస్ డ్రైవ్ ఘనంగా నిర్వహణ

- **ఉద్యోగుల్లో స్వచ్ఛత, ఆరోగ్యంపై అవగాహన పెంపు**
- **ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం**
- **యువ ఇంజనీర్ల ఉత్సాహభరితం**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 09 (డిడి9 వార్త):**

ఎన్టీపీసీ ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్-యోగాభ్యాస్ డ్రైవ్ గురువారం ఆరోగ్య పథ్ సమీపంలోని ఎకో పార్క్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ (ఆపరేషన్) మనోజ్ కుమార్ ఝా మార్గదర్శకత్వంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.కే. సమంత, జీఎం మనీష్ అగర్వాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ.... పరిశుభ్రమైన, చెత్తరహిత టౌన్‌షిప్ నిర్మాణం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ డ్రైవ్‌లో భాగంగా ఆపరేషన్ గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పౌర బాధ్యతలపై అవగాహన పెంపొందించే విధంగా కార్యక్రమం సాగింది.

స్వచ్ఛత కార్యక్రమం అనంతరం తేలికపాటి యోగాభ్యాస్ మరియు వ్యాయామాలు నిర్వహించారు. ముఖ్యంగా యువ ఇంజనీర్లు చురుకుగా పాల్గొని శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించారు.

స్వచ్ఛతతో పాటు ఆరోగ్యాన్ని కలిపిన ఈ కార్యక్రమం ఉద్యోగుల్లో టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడమే కాకుండా, స్థిరమైన జీవన విధానాలు, ఆరోగ్యకర అలవాట్లపై అవగాహన కల్పించింది. ఎన్టీపీసీ రామగుండం సంస్థ సామాజిక బాధ్యత, స్వచ్ఛత, సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.





# ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా హెచ్.ఐ.వి పై అవగాహన ర్యాలీ

**ఏప్రిల్ 09 డిడి 9 వార్త వెంకటాపురం.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాలు గురువారం వెంకటాపురం సామాజిక వైద్యశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రెడ్ రిబ్బన్ ర్యాలీ నిర్వహించి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన అవగాహన సమావేశంలో డాక్టర్ శివాజీ మాట్లాడుతూ 85 ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత ముఖ్యమని తెలిపారు. హెచ్.ఐ.వి సంక్రమణ వ్యాధి అయినప్పటికీ సరైన జాగ్రత్తలు తీసుకుంటే పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాధి ప్రధానంగా రక్షణ లేని లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్తం, తల్లి నుంచి శిశువుకి వ్యాప్తి చెందుతుందని వివరించారు. అయితే చేతులు కలపడం, కలిసి భోజనం చేయడం వంటి సాధారణ సంబంధాల ద్వారా హెచ్ఐవి వ్యా




పించదని స్పష్టం చేశారు. సరిత పరీక్షలు సమయానికి చికిత్స ద్వారా హెచ్ఐవి బాధితులు కూడా ఆరోగ్యంగా జీవించగలరని అందువల్ల ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా హెచ్ఐవి ఉన్న వ్యక్తులపై వివక్ష చూపకుండా వారికి మద్దతు ఇవ్వడం సమాజ బాధ్యత అని ఆయన అన్నారు.

# కార్పొరేటర్ కుమారుడి ఆరోగ్యం కోసం శివాలయంలో అభిషేకాలు!!

- **రుశాంక్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని వేడుకోలు**
- **పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘీభావం**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 09 (డిడి9 వార్త):**
49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ రావు చిన్న కుమారుడు రుశాంక్ రావుకు హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో జరగనున్న సర్జరీ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, పద్మావతి కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ కాలనీలోని శ్రీ మార్కండేయ శివాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించి రుశాంక్ త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కాసా సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ పేరటీ ప్రభాకర్ రెడ్డి, చిదురాల రాజిరెడ్డి, శేనం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని రుశాంక్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థించారు. సర్జరీ సక్సెస్ కావాలని, అతి తక్కువ సమయంలోనే ఆయన కోలుకుని సాధారణ



స్థితికి రావాలన్న ఆకాంక్షను అసోసియేషన్ సభ్యులు వ్యక్తం చేశారు. సాగి సంతోష్ రావు కుటుంబానికి అండగా ఉంటూ కాలనీ వాసులందరూ తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు.

---

# రైతు నుంచి రూ.10,000 లంచం డిమాండ్
# ఏసీబీ వలలో ఆర్ఐ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబాటు

- **భూమి విచారణ పేరుతో రైతు వెంకటస్వామిని వేధించిన ఆర్ఐ**
- **ఫిర్యాదు మేరకు వలపన్ని పట్టుకున్న ఏసీబీ అధికారులు**
- **తహసిల్దార్ కార్యాలయంలో వరుస అవినీతి ఘటనలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 09 (డిడి9 వార్త):**
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని తహసిల్దార్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ)ను ఏసీబీ అధికారులు గురువారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

భూమి ఎంక్వయిరీ విషయంలో సహాయం చేస్తానంటూ రైతు వెంకటస్వామిని ఆశ్రయించిన ఆర్ఐ, రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీనిపై రైతు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ముందస్తుగా వలపన్ని, లంచం డబ్బులు తీసుకుంటున్న సమయంలో ఆర్ఐని అదుపులోకి తీసుకున్నారు. ఘటన స్థలంలోనే అధికారులు ప్రాథమిక వివరాలు సేకరించారు.

ఈ ఆపరేషన్‌ను ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రస్తుతం పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది. కేసుకు సంబంధించిన వివరాలు సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఇదే తహసిల్దార్ కార్యాలయంలో గతంలో కూడా ఎమ్మార్వోతో పాటు మరొక అధికారి ఏసీబీకి చిక్కిన ఘటనలు వెలుగులోకి రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అధికారులు వరుసగా అవినీతి ఆరోపణల్లో పట్టుబడటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



---

# పాన్ షాప్ యజమానిపై దాడి

- **నలుగురు వ్యక్తుల అరెస్ట్**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 09 డిడి 9 వార్త**
రాజేంద్రనగర్ డైరీ ఫామ్ పిలర్ నం.217 సమీపంలోని హర్మన్ హోటల్ వద్ద ఉన్న పాన్ షాప్ యజమానిపై దుండగులు దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది.ఏప్రిల్ 2వ తేదీ తెల్లవారుజామున సుమారు 4:20 గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది.అత్తాపూర్ పోలీసుల వివరాల ప్రకారం, కింగ్స్ కాలనీ శాస్త్రిపురం నివాసి షేక్ వసీమ్(37)తన పాన్ షాప్ వద్ద ఉండగా నలుగురు వ్యక్తులు సిగరెట్లు అడిగారు.షాప్ ఇంకా తెరవలేదని చెప్పడంతో మొదట వారు దూషించి వెళ్లిపోయారు.అనంతరం మరికొందరితో కలిసి తిరిగి వచ్చి హాకీ స్టిక్స్ మరియు చేతులతో దాడి చేశారు.ఈ దాడిలో వసీమ్ తలకు, ముఖానికి గాయాలయ్యాయి.

గాయపడిన వసీమ్‌ను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు .ఈ ఘటనపై కేసు నమోదు చేసిన అత్తాపూర్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి,కోర్టులో హాజరు పరిచారు.కేసు దర్యాప్తు కొనసాగుతోందని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు.




---

## మైలార్దేవ్‌పల్లి అత్యాచార కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు రూ.51 వేలు జరిమానా

- **బాధితురాలికి రూ.3 లక్షలు పరిహారం చెల్లించాలని ఆదేశం**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 9 డిడి 9 వార్త**
మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో నమోదైన అత్యాచార కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది.రంగారెడ్డి జిల్లా ఎల్‌బీనగర్‌లోని XIII అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎంవాణి విచారణ అనంతరం సోమశిల మహేందర్(40)ను దోషిగా తేల్చి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,100 జరిమానా విధించారు. బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించారు. కేసు వివరాల ప్రకారం,2018 జూన్ 15న మధ్యాహ్నం సమయంలో బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న వేళ నిందితుడు ఇంట్లోకి చొరబడి అత్యాచారానికి పాల్పడ్డాడు.

విషయం బయటపెడితే చంపేస్తానని బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, అప్పటి ఇన్‌స్పెక్టర్ పి.జగదీశ్వర్ దర్యాప్తు ప్రారంభించి,అనంతరం ఇన్‌స్పెక్టర్ సత్తయ్య కేసును కొనసాగించి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు .ఈ కేసులో ప్రభుత్వ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డా. పి.మంజులా దేవి వాదనలు వినిపించగా,సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడికి శిక్ష విధించింది.

---

# క్రమశిక్షణ ఉల్లంఘనపై అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత సస్పెండ్

- **విధుల్లో నిర్లక్ష్యం, అధికారులతో దురుసు ప్రవర్తనపై చర్యలు**
- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 09 (డిడి9 వార్త):**
రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ నాగుల మల్యాల స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడినట్లు వచ్చిన ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ నిర్వహించగా ఆరోపణలు నిజమని తేలినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం తీవ్ర క్రమశిక్షణా రాహిత్యంగా పరిగణించి ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని, అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం, క్రమశిక్షణా లోపం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు.





# నిరుపేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

- పైడాకుల అశోక్ ఆర్థిక సాయం

**గోవిందరావుపేట, ఏప్రిల్ 9 (డి డి 9 వార్త)**

చల్వాయి గ్రామంలో నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. గురువారం నాడు, ఎండి. గౌస్ పాషా జీవనోపాధి కోసం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ఆర్థిక సహాయంతో ఫాస్ట్ ఫుడ్ స్టాండ్‌ను సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా తన కుమారుడు అశోక్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ పేరు నిలబెడుతున్న అశోక్ ప్రయాణం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న గౌస్ పాషా కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాగే సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వెల్పుగొండ ప్రకాశ్, సర్పంచ్ మేకల రాధ-సుదర్శన్, గుండెబోయిన నాగలక్ష్మి-అనిల్ యాదవ్, తెల్ల హరిప్రసాద్, చిక్కుల వెంకటేష్, చాపల ఉమాదేవి, బోసగాని సారయ్య, గణపాక సుధాకర్, కాసర్ల రాంబాబు, కుడిమెల నాగరాజు, ఎండి. రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మండలగూడెంలో దోమల నివారణకు విస్తృత స్ప్రే కార్యక్రమం

**జనగామ ఏప్రిల్ 9(డిడి 9వార్త ) బ్యూరో**

*సర్పంచ్ ద్యాగల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహణ

మండలగూడెం గ్రామంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామ సర్పంచ్ ద్యాగల రాజశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది విస్తృత స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఇళ్ల పరిసరాల్లో దోమల నివారణ కోసం ప్రత్యేక రసాయన ACM (అల్ఫా సైపర్ మేత్రిన్ పౌడర్ మరియు IRS (ఇన్ డోర్ రెసిడిమోల్ స్ప్రె) నిర్వహించారు.

ఈ కార్యక్రమం భాగంగా ఇళ్ల గోడలు, మూలలు మరియు దోమలు ఎక్కువగా పెరుగుతున్న ప్రాంతాల్లో స్ప్రే చేయడం ద్వారా దోమల వ్యాప్తిని తగ్గించే చర్యలు తీసుకున్నారు. ఈ స్ప్రే ప్రభావం సుమారు 45 రోజులపాటు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. అలాగే ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడడం, చెత్తను సకాలంలో తొలగించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామ ప్రజలు పంచాయతీ తీసుకున్న ఈ చర్యలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరుతున్నారు.



# అర్ధరాత్రి ఇల్లు కూల్చివేత అన్యాయం

- సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

**గోవిందరావుపేట, ఏప్రిల్ 9(డి డి 9 వార్త)**

పసర చౌరస్తా మొద్దులగూడెం రోడ్డు ప్రధాన కూడలి ఆనుకొని ఉన్న ఇల్లు అర్ధరాత్రి ఆర్ అండ్ బి అధికారులు జిల్లా పంచాయతీ అధికారులు ఒత్తిడి మేరకు దౌర్జన్యంగా ఇల్లు కూల్చి వేయడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు.



గురువారం పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిట్టిబాబు,మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి మొద్దులగూడెం రోడ్డుకు చౌరస్తా దగ్గరలో గల ఇంటిని (580)నందు గత 60 సంవత్సరాలుగా అమీన్ బీ అనే ముస్లిం మహిళ నివాసం ఉంటు ఆ ఇంటిలో ముగ్గురు చిరు వ్యాపారులు జీవనోపాధి పొందేవారని తెలిపారు. అట్టి ఇంటిని అర్ధరాత్రి అధికారులు అక్రమంగా కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. కూల్చివేత ద్వారా ముగ్గురు జీవనోపాధి కోల్పోయారని తెలిపారు.కుటుంబాలు వీధిన పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. దుకాణంలో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేశారని గోల్డ్ షాప్ లో ఉన్న 10 తులాల వెండి ఐదు గ్రాముల బంగారు కమ్ములు పోయాయని తెలిపారు. ఒక వికలాంగురాలు కుట్టు మిషన్ బట్టలు పనికిరాకుండా పోయాయని తెలిపారు, అరటి పండ్ల వ్యాపారి పండ్లు రోడ్లపై పడవేశారని వారి జీవన భృతిని నాశనం చేశారని అన్నారు.జీవనోపాధి దెబ్బతీశారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అద్దుకున్న చిరు వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేశారని జెసిబి తో చిరు వ్యాపారుల మీదికి తీసుకువచ్చి హత్యాయత్నం చేశారని అన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన అధికారులే కొద్దిమంది స్వార్థపరుల ప్రయోజనాల కోసం ఇలా వ్యవరించడం సబబు కాదని అన్నారు. జీవించే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతీసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పేరుతో ఇండ్లను కూల్చివేయడం అభివృద్ధి పేరుతో పేదలను రోడ్డు మీదికి నెట్టడం వారి అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. కేవలం ఒక షాప్ యజమాని కోసం అధికార యంత్రాంగం లాలూచీపడి ఈ తతంగం నడిపిందని విమర్శించారు. కొంతమంది మధ్యవర్తులు లారీలను ఏర్పాటు చేసుకొని జిల్లా అధికారులు కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చి వారిని బలి చేశారని తెలిపారు. అధికారులు ఈ విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించారని తెలిపారు.కోర్టు ఆర్డర్ చదివారా అని ప్రశ్నించారు. కోర్టు ఆర్డర్లో ఏముందో బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆర్డర్ ఇచ్చిన తర్వాత సదరు నివాసితులకు మూడు నోటీసులు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. అందులో ఉంటున్న వారికి పునరావాసం కల్పించిన తర్వాత మాత్రమే డిస్మెంటల్ చేయాల్సి ఉన్న ఎందుకు ఆవేశపడి అధికార యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ప్రశ్నించారు. ఈ నిర్ణయం వెనక అంతర్గత ఉద్దేశం ఏమిటని వారు అన్నారు ఈ ప్రాంతంలో నిరుపేదలు ఎన్నో సంవత్సరాలు నుండి రోడ్డు పరిసర ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని ఈ వ్యవహారంతో వారందరూ భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం నష్టపోయిన వారికి ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగురాలకి కుట్టు మిషన్ అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బాధితులు సంగారబోయిన సారయ్య, తిప్పర్తి బ్రహ్మం, పూజారి రమాదేవి, యానాల సీతారాం పాల్గొన్నారు.



# గ్రామ ప్రజల ఆరోగ్యానికి ముందడుగు – పాలకుర్తిలో ఎన్సీడీ క్యాంప్

**పాలకుర్తి ఏప్రిల్ 08(డిడి 9 వార్త)**

పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్సీడీ) ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించినట్లు సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ తెలిపారు గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గురువారం ఉదయం 10 గంటలకు ఈ ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ శిబిరంలో వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు రక్తపోటు, షుగర్, గుండె సంబంధిత వ్యాధులపై పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, సూచనలు అందించారు అలాగే ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించారు

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇలాంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, పంచాయతీ కార్యదర్శి రూబీన, డాక్టర్ స్వప్న, పీ హెచ్ఎన్ లిల్లీ దేబోరా హెచ్ఎస్ ఇందిరాణి కార్యదర్శి రుబీనా సుల్తాన్ వార్డు సభ్యులు ఆశా వర్కర్లు ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ఆరోగ్య శిబిరం

- ఏఎంఓహెచ్ రజనీకాంత్, వార్డ్ సూపర్వైజర్ ఉదయ్ కిరణ్

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 09 డిడి 9 వార్త**

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ని పి & టి కాలనీ బస్తీ దవాఖానలో నిపుణులైన వైద్యుల చేత గురువారం ఉదయం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.రక్తపోటు,షుగర్ వంటి సాధారణ సమస్యలను గుర్తించి తగిన సూచనలు అందించారు.అవసరమైన వారికి మందులను కూడా పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ రజినీకాంత్, వార్డ్ సూపర్వైజర్ ఉదయ్ కిరణ్ లు మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన జీవన విధానానికి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, పరిశుభ్రత పాటించడం అవసరమని సూచించారు. ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజలకు సమీపంలోనే వైద్య సేవలు అందించడం ద్వారా ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.





# ఆర్జీఐఏలో భారీగా డ్రగ్స్ పట్టివేత

- రూ.4.6 కోట్ల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం
- బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ భారతీయ ప్రయాణికుడి వద్ద 13.2 కిలోలు లభ్యం
- ఎన్.డి.పి.ఎస్'యాక్ట్ కింద కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ ఏఐయూ అధికారులు






**రాజేంద్రనగర్,ఏప్రిల్ 9 డిడి 9 వార్త**
రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు భారీ డ్రగ్స్ రాకెట్‌ను బయటపెట్టారు.కస్టమ్స్ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ కు వచ్చిన సమాచారంతో అప్రమత్తమైన అధికారులు ఏప్రిల్ 7న థాయ్ ఎయిర్‌వేస్ విమానం TG 329 ద్వారా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ భారతీయ ప్రయాణికుడిని తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా అతని లగేజీలో దాచిన 22 వాక్యూమ్‌సీల్ ప్యాకెట్లలో హైడ్రోపోనిక్ గంజాయి గుర్తించారు.మొత్తం 13.2 కిలోల బరువున్న ఈ నిషేధిత పదార్థం విలువ సుమారు రూ.4.6 కోట్లుగా అధికారులు అంచనా వేశారు.ఎన్.డి.పి.ఎస్ చట్టం,1985 కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు.ఏప్రిల్ 8న అతడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.ఈ కేసుతో సంబంధం ఉన్న అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌పై విచారణ కొనసాగుతోంది.ఇక 202526 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు సుమారు 160 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకుని ,ఈ కేసులతో సంబంధం ఉన్న 30 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.







# నార్సింగిలో రోప్ ఆపరేషన్

- భారీగా ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 09 డిడి 9 వార్త**
ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడం లక్ష్యంగా నార్సింగి సర్కిల్45 లో అధికారులు విస్తృత స్థాయిలో రోప్(రిమూవల్ ఆఫ్ పబ్లిక్ ఎంక్రోచ్మెంట్) ఆపరేషన్ చేపట్టారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ విభాగం,ట్రాఫిక్ పోలీసులు,లా అండ్ ఆర్డర్ పోలీసులు సమన్వయంతో ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా ఆర్‌కే గ్రాండ్ హోటల్ నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వరకు,అక్కడి నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు, అలాగే రాయల్ ఫంక్షన్ హాల్ నుంచి నార్సింగి సర్కిల్ వరకు రోడ్లు,ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ నిర్మాణాలు,షెడ్లు, తాత్కాలిక స్టాళ్లు వంటి ఆక్రమణలను తొలగించారు. చాలా కాలంగా కొనసాగుతున్న ఈ ఆక్రమణల వల్ల పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అధికారులు చేపట్టిన ఈ చర్యలతో మార్గాలు విస్తృతంగా ఖాళీ అయ్యాయి. మొత్తం 137 ఫుట్‌పాత్ మరియు రోడ్డు ఆక్రమణలను ఈ డ్రైవ్‌లో తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో క్లియర్ చేసినందున రాకపోకలు సులభతరమయ్యాయని పేర్కొన్నారు.పాదచారులకు సురక్షితంగా నడిచే వాతావరణం కల్పించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఇలాంటి ఆక్రమణలపై భవిష్యత్తులో కూడా క్రమం తప్పకుండా రోప్ ఆపరేషన్ నిర్వహించి,పబ్లిక్ ప్రదేశాలను ఆక్రమణల నుండి విముక్తం చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## నేడు వెంకటాపురం లో ప్రజా దర్బార్..

- పాల్గొననున్న... మంత్రి ధనసరి అనసూయ సీతక్క..
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ఏప్రిల్ 09 డిడి9 వార్త వెంకటాపురం.**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా. శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో వెంకటాపురం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, వెంకటాపురం, వాజేడు, మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరు నాగారం మండలాలకు చెందిన ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్ పి, డి ఎఫ్ ఓ, ఆర్డీఓ అన్ని శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయ అధికారులు, సంబంధత మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటన లో ఆయన పేర్కొన్నారు.









# అమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం
- ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం,
- ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**బోనకల్,ఏప్రిల్ 09,(డీడీ9 వార్త):**
మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో 8,9,10, ఇంటర్ చదువుతున్న 631 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సులభంగా పాఠశాలకు చేరుకునేలా,వారి విద్యాభ్యాసానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యకు ప్రాధాన్యత ఇస్తూ,వారి భవిష్యత్తును బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.అక్షరమే ఆయుధంగా తెలంగాణ బిడ్డలు ప్రపంచంతో పోటీ పడేలా ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.అంతరాలు లేని ఆదర్శ సమాజం కేవలం విద్య ద్వారానే సాధ్యమని స్పష్టం చేసిన ఆయన, రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు.పేద విద్యార్థులు ఆకలితో చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నామని వెల్లడించారు. విద్యా రంగంలో పెట్టే ప్రతి రూపాయి రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు పెట్టుబడిగా భావిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, ఖమ్మం ఆర్డీవో నక్క శ్రీనివాస్ రావు, కల్లూరు డిఎల్ పిఓ విజయలక్ష్మి, రాష్ట్ర గెడ్డంగుల సంస్థ కార్పొరేషన చైర్మన్ రాయల వెంకటేశ్వరరావు హస్తకాలల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు డిఐఈ ఓ కందుల రవిబాబు, ఏపీవో రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్ కుమార్, మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి,ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, విద్యుత్తు ఏడి ఏ యార్లగడ్డ వెంకట ఆనంద్ కుమార్, ఏ ఈ తోకల మనోహర్, ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల పట్ల శాపంగా మారిన ఆన్లైన్ హాజరు

- భగ్గు మంటున్న ఎండలు ... హాజరు కోసం అల్లాడుతున్న కూలీలు
- మాస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలంటున్న ఉపాధి హామీ కూలీలు

**బోనకల్,ఏప్రిల్ 09,(డీడీ9 వార్త):**

యూపీఏ ప్రభుత్వం నిరుపేదలకు 100రోజులు కల్పించాలని ఏర్పాటు చేసిన ఈ ఖచ్చితమైన ప్రభుత్వ పథకంను కేంద్ర ప్రభుత్వం దాని యొక్క రూపురేఖలు మార్చడంతో పాటు కూలీల పట్ల ఆన్లైన్ హాజరు నియమం పెట్టింది.ఈ ఆన్లైన్ నియమం పై సంబంధిత సిబ్బందికి తగినంత శిక్షణ ఇవ్వకపోవడంతో కొన్ని రోజులు పని చేసే సమయంలో హాజరు పడటం మరికొన్ని రోజులు పడకుండా ఉంటాం ఇలా ఈకేవేసి చేపించుకోమంటూ పిల్డ్ అసిస్టెంట్స్ ఉచిత సలహాలు ఇవ్వటంతో కూలీలు తమ పనులు మానుకొని ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగటం,ఆధార్ కేంద్రంలో అప్డేట్ అని మెసేజ్ వచ్చినా కూడా ఆధార్ లో చేంజ్ అయిన కూడా ఆన్లైన్ హాజరు యాప్ దగ్గర మళ్లీ అటెండెన్స్ తీసుకోకపోవడం లేదని మండలంలో పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు, ఈ విధమైన నియమ నిబంధన వలన అటు పనికి దూరం అవుతూ ఇటు దిక్కుతోచని స్థితిలో గ్రామాల్లో కూలీలు తమ ఉపాధిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీనిపై సిబ్బంది, అధికారులు కూడా సరిగా స్పందించకపోవడం వల్ల రకరకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు,దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గతంలో మాదిరి మాస్టర్ విధానాన్ని తీసుకురావాలని ఆయా గ్రామాల ఉపాధి హామీ కూలీలు వాపోతున్నారు.








# ముస్తాబైన అంకంపెల్లి,,!!

- ఫైలట్ ప్రాజెక్టు కిందఇందిరమ్మఇండ్ల నిర్మాణం,,,
- హర్షంవ్యక్తం చేస్తున్న ఆదివాసిగిరిజనులు,,,
- ఎన్నో ఏండ్లకళ నెరవేరిన వేళ అంకంపెల్లి, కౌశెట్టి వాయిల్లొ పేదింటి కళ నెరవేరబోతుంది,,
- పేదోళ్లకు ఇండ్లు నిర్మించి నీడ కల్పించిన ఘనత కాంగ్రేసుదె,,
- అప్పడు1982 లొఎన్ టి ఆర్ పెంకుటిల్లు, ఇప్పడు 50 ఏండ్ల కు సీతక్క ఇందిరమ్మ ఇండ్లు,,
- గంగారం,, అన్నారం లొ సి సి రోడ్డు నిర్మాణం,,,
- భారీగా తరలీ రానున్న ప్రజలు కాంగ్రేసు నాయకులు,,
- రూ 4,,55 కోట్లతొ ఇందిరమ్మ
- ఇండ్ల ఫైలట్ ప్రాజెక్టుగా,,



**ఏటూరునాగారం క్రైం**
**డిడి 9 వార్త ఏఫ్రిల్ 9**

పేదింటి కళ నెరవేర్చెందుకు ,, ఓ మారు మూల కు గ్రామం అయిన ఆదివాసీలు నివశించె అంకం పిల్లిని ఎంపిక చేశారు, ఇందిరమ్మ ఇండ్లతొఈ గ్రామం ముస్తాబయింది,ఇక్కడ కూలీ చేస్తె నెకుండకాలుతుంది అంత పేదొళ్లె ఉన్నారు రూ 4,,55 కోట్లతొ ఇందిరమ్మ ఫైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇండ్లను నిర్మించారుపేదింటి కళను నెర వేర్చబొతున్నారుఅంకంపెల్లిలొ 55 కౌశెట్టివాయిలొ ఇండ్ల ను నిర్మించారు,,ఈ రెండు గ్రామాలలొ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయినాయి, అంకంపెల్లి కౌశెట్టివాయితొ పాటు ఈ ఏరియలొని అన్నివర్గాలప్రజలు హర్షంవ్యక్తంచేస్తున్నారు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం అంతా ఆశా మాసికాదు,,అప్పుడు 1982లొ అప్పటి ముఖ్యమంత్రిఎన్ టి ఆర్ పెంకుటిళ్లను నిర్మించారు తొలుత ఈగ్రామాన్నె ఎంపిక చెశారు. ఇప్పడుకూడ సీతక్క అంకం పెల్లినె ఎంపిక చేసినిర్మించారు. అప్పటి నుంచి మొన్నటి దాక ఇక్కడ ఇండ్లనిర్మాణం లేదు వానొస్తె గళ గళ ఎండంతా ఇంట్లనె ఉండేది,,

**నేడె ఆంకంపెల్లిలొ ఫైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం,,,!!**

నేడె అంకంపెల్లిలొ ఇందిరమ్మ ఇండ్ల(ఫైలెట్ ప్రాజెక్టు)ప్రారంభము కానున్నది మంత్రి సీతక్క అంకంపెల్లిలొశుక్రవారం ఉదయం 8,30 గంటలకు సందర్సిచనున్నారు ఇక్కడ పక్కనగల కౌశెట్టివాయిలొ కొన్ని ఇండ్లు ప్రారంబోత్సవం కానున్నాయి ఆదివాసీల ఇండ్లలొనేడు సీతక్క రాబోతున్నదనిసర్వాంగ సుందరంగాముస్తాబు చేశారు సీతక్క చేతులమీదుగా ఈప్రాజెక్టు కిందచేపట్టినఇండ్లుగృహ ప్రవేశం అవుతున్నాయి,,సీతక్క రాబోతున్నదని ఓకరోజు ముందుగానె తెలవడంతొ పండుగ వలెనె ఉంది ఆదివా సీల ఇండ్లలొ చెప్పలేనంత ఆనందంతొ ఉన్నారు,,50 ఏండ్ల కళను ఇప్పుడు సీతక్క నేరవేర్చబొతున్నారు,,

**అన్నారంలొసి సి రోడ్డుకు శంకుస్థాపన,,,!!**

గ్రామాలలొసి సి రోడ్లను నిర్మించి ప్రజలకు బురదతోఇబ్బంది లేకుండా చేస్తున్నారు ఈక్రమం లొగంగారం గ్రామపంచాయితి పరిదిలొ పెద్దచెరువుకు వెల్లె అన్నారంగ్రామంలొ సి సి రోడ్డు ను నేడు శుక్రవారం శంఖుస్తాపన చేస్తున్నారు ఇక్కడ కూడ చాలా ఏండ్లుగారోడ్డులేక పొలాలకు పొయెరైతులు,బతుకమ్మ పండుగ రోజున వేలాదిమంది మహిళలు బతుకమ్మలతొ ఈగుట్టరాళ్లకు చెరువు వద్దకు వస్తారు రాత్రి 8 గంటల నుంచి 12గంటల దాకఆట,పాటలు చేస్తు సంబరాలు చేస్తారు, రోడ్డెలేక ఇబ్బందులు పడేది,, అందుకనె గంగారం సర్పంచు బడే రజిత రాంబాబు,, రోడ్డు నిర్మాణం చేపట్టారు సీతక్క చొరవతొ ఈపనులు చేస్తున్నట్లు తెలిపారు, కాంగ్రేసు సీన్ యర్ నేత ముజాఫర్ కూడ సలహాలు సూచనలిచ్చారు,, 8గ్రామాల ప్రజలకు వ్యవసా యకూలీలకు రోడ్డుసౌకర్యం కలుగుతుంది,,

# ముద్దసాని దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

- రైతులు, పేద ప్రజల కోసం నిరంతరం పరితపించిన నాయకుడు.
- వచ్చే 15వ వర్ధంతి నాటికి జమ్మికుంటలో విగ్రహం.

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 10:**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం సదాశివ పల్లి జంక్షన్ వద్ద మాజీ మంత్రి, దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించి తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గార్లతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..

ఈ కార్యక్రమానికి హుజురాబాద్, మానకొండూరు, పెద్దపల్లి, కరీంనగర్ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున దామోదర్ రెడ్డి అభిమానులు తరలివచ్చారు.

ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ...

దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఎప్పుడు ఏర్పాటు చేయాల్సి ఉండేదని, అనివార్య కారణాలవల్ల కార్యరూపం దాల్చలేదని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నాయకత్వం వహించిన దామోదర్ రెడ్డి ఎంతోమంది నాయకులను తీర్చి దిద్దారని అన్నారు. నాతో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డిలను ఎమ్మెల్యేలను చేశారని గుర్తు చేశారు. దామోదర్ రెడ్డి వల్లనే నేను ఈ స్థాయికి వచ్చానని అన్నారు. ప్రజలతో, పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎలా ఉండాలో, వారికి దగ్గరగా ఉండి ఇలా పనులు చేయాలో దామోదర్ రెడ్డిని చూసి నేర్చుకున్నానని తెలిపారు. మా సోదరుడు చనిపోతే తమకు దగ్గరుండి పని చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ప్రతిపక్ష హోదాలో ఉన్నటువంటి ఏకైక ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డి అని, 1994లో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు.





నిరంతరం ఆయన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, రైతుల కోసం కృషి చేశారని అన్నారు. కమలాపూర్ నియోజకవర్గంలో ఒక్క మడి కూడా ఎండకుండా కాలువ ద్వారా నిరంతరం నీళ్లు పాటించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఆనాడు గ్రామాల్లో నక్సలైట్ల ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో చాలామంది యువకులు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఎన్కౌంటర్లో పాలు కాకుండా పోలీసు దెబ్బలు తినకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. తనను నమ్ముకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు న్యాయం చేశారని అన్నారు ఆయన ఒక్క పిలుపు ఇస్తే పదివేల మంది కార్యకర్తలు ఒక చోటికి చేరేవారని అన్నారు. కమలాపూర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి కంచు పూటల తయారు చేశారని, అప్పటికి ఇప్పటికి ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదని అన్నారు. రెండు దశాబ్దాల పాటు వరుస విజయాలతో దూసుకుపోయిన దామోదర్ రెడ్డి,2004 ఎన్నికల్లో అనారోగ్య కారణాల వల్లనే ఆయన ఓటమి చెందారని తెలిపారు. దామోదర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన గురించి తలవని ఊరు లేదు, మనిషి లేడని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని

# ఉప ముఖ్యమంత్రి భట్టికి వినతి

- **వినతి పత్రం అందజేసిన బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి,ఉప సర్పంచ్ కొండ**

**బోనకల్,ఏప్రిల్ 08,(డీడీ9 వార్త):** బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొని బోనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, గ్రామంలో ఉన్న పలు సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియజేస్తూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

**ప్రమాదాలు జరగకుండా రింగ్ ఏర్పాటు:**

బోనకల్ గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న సినిమా హాల్ సెంటర్‌లో నిత్యం జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో, అక్కడ వెంటనే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , ముఖ్యంగా వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ఈ ప్రదేశంలో రోడ్డు మధ్యలో రింగు (రౌండబౌట్) లేదా డివైడర్ ఏర్పాటు చేయడం అత్యవసరమని అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం స్పష్టమైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పాదచారులు కూడా రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు పడుతున్నారునీ,

కాబట్టి తక్షణమే స్పందించి, రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేసి, అవసరమైతే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని , దీని ద్వారా ప్రమాదాలను నివారించి, ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని వారు విన్నవించుకున్నారు.

**సైడ్ డ్రైనేజీ,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు:**

బోనకల్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై ముఖ్యంగా సినిమా హాలు రోడ్డు నుంచి అల్లపాడు రోడ్డు వరకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ మరియు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ మార్గంలో డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో వర్షాకాలంలో నీరు రోడ్లపై నిల్వ ఉండి, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందనీ, దీంతో వాహనదారులు పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, అదేవిధంగా రాత్రి వేళల్లో సరైన లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాల ప్రమాదం పెరుగుతోంది.

కాబట్టి ఈ ప్రధాన రహదారిపై ఇరువైపులా సమర్థవంతమైన సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, సెంటర్‌లో స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుంది. ఈ పనులను త్వరితగతిన చేపట్టాలని వారు కోరారు.







**24 గంటలు ప్రభుత్వ ఆసుపత్రిగా విస్తరణ:**

బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై సర్పంచ్ బానోతు జ్యోతి కొండ కీలక విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని 24 గంటల సేవలతో కూడిన ఆసుపత్రిగా మార్పు చేసి, 30 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని వారు కోరారు.

ప్రస్తుతం ఆసుపత్రిలో తగిన సౌకర్యాలు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర సమయాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు. మండల కేంద్రంగా ఉన్న బోనకల్‌లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం అత్యవసరమని అన్నారు.

**గ్రామంలోనీ మట్టి రోడ్లకు సిసి రోడ్లు మంజూరు కోసం:**

గ్రామంలో ఇప్పటికీ మిగిలి ఉన్న మట్టి రోడ్లను సీసీ (కాంక్రీట్) రోడ్లుగా మంజూరు చేయాలని వారు కోరారు. ప్రస్తుతం మట్టి రోడ్లు వర్షాకాలంలో బురదగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, పాదచారులు, విద్యార్థులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అందువల్ల గ్రామంలోని అన్ని మట్టి రోడ్లను దశలవారీగా సీసీ రోడ్లుగా మార్చి, సౌకర్యవంతమైన రవాణా వసతులు కల్పించాలని భట్టి విక్రమార్కను కోరారు. ఈ చర్యలతో గ్రామ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వారు అభిప్రాయపడ్డరు.

**బోనకల్ చెరువుకు కట్టకు రక్షణ గోడ ఏర్పాటు :**

గ్రామంలోని చెరువు వద్ద రక్షణ గోడ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్కను కోరారు.

చెరువు చుట్టూ సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో చిన్నపిల్లలు, పశువులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి మట్టం పెరిగే సమయంలో ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందనీ వారు తెలిపారు.

**రైల్వే బ్రిడ్జి కింద ప్రమాదాలు జరగకుండా మెట్లను ఏర్పాటు:**

రైల్వే అండర్‌పాస్ వద్ద జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బానోతు జ్యోతి కొండ విజ్ఞప్తి చేశారు. రైల్వే బ్రిడ్జి కి సరైన మెట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ, తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధిత అధికారులతో మాట్లాడి అండర్‌పాస్ వద్ద వెంటనే మెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఈ చర్యలు అత్యవసరమని వారు తెలిపారు.

**ఆర్ఓబి బ్రిడ్జిపై లైటింగ్ ను ఏర్పాటు:**

బోనకల్ ప్రాంతంలోని ఆర్ఓబి బ్రిడ్జిపై సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారను, చీకటి కారణంగా ప్రమాదాలు ఎక్కువగా ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ,

ప్రత్యేకంగా రాత్రి సమయంలో బ్రిడ్జిపై దృశ్యమానం తగ్గిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతున్నాయి కాబట్టి ఆర్ఓబి బ్రిడ్జిపై తక్షణమే స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేసి, అవసరమైతే హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని,

ఈ చర్యలతో ప్రమాదాలను తగ్గించి, ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించవచ్చని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ బోనకల్ గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసి బోనకల్ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం సర్పంచి జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ భట్టి విక్రమార్కకు శాలువాతో సత్కరించారు.







# ములకలపల్లి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె

- **వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**అశ్వరావుపేట:ఏప్రిల్09( డిడి 9 వార్తలు)** ములకలపల్లి మండలంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ముందుగా రామచంద్రాపురం చాపరాలపల్లి గ్రామాల్లో ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు తెలిపారు అనంతరం పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు కుమ్మరిపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం గుట్టగూడెం గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం నిర్వహించారు అలాగే డ్వాక్రా మహిళల కోసం సమావేశ మందిరం (వీవో బిల్డింగ్) నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు మాదారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు మండల కేంద్రంలోని రైతువేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు చివరగా ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మండల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు పర్యటనలో భాగంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల అధికారులు ముఖ్య నాయకులు సర్పంచులు ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

